క్లుప్తంగా

బీజేపీలో చేరిక



నర్సంపేట : నర్సంపేట పట్టణంలో కమలాపు రానికి చెందిన యూత్ సభ్యులు ఆదివారం నియోజకవర్గ బీజేపీ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన మద్దికుంట్ల సతీష్, ఏష బోయిన సాంబరాజు, రాజేష్, ముస్కు మనోజ్, సాయి, ఇంతల సురేష్, ఆకుల వెంక టేష్, కుస అజయ్, హంస ప్రశాంత్, ముత్యం తరుణ్, రాధారపు బాలు, హంస శ్రీకాంత్‌లకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడెపు రంజిత్, గోగుల సందీప్‌రెడ్డి, కావటి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నర్సంపేట/ చెన్నారావుపేట : ఒడిశా రైలు ప్రమాదంలో మృతి చెందిన ప్రతీ కుటుం బానికి రూ.25లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని నర్సంపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడారు. ఈ నిర్లక్ష్యానికి బాధ్యత వహిస్తూ రైల్వేశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన వారికి మాలమహానాడు నాయకులు సంతాపా న్ని తెలియజేశారు. అలాగే ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వారికి రూ.5లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

సర్కారు బడిలో చేర్పించాలి



గీసుకొండ : మండలంలోని చంద్రయ్యపల్లిలో ఆదివారం బడిబాట కార్యక్రమం చేపట్టారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్రచారం చేశారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన, నాణ్యమైన విద్య అందు తుందని హెచ్ఎం సంగీత, సర్పంచ్ ఆకుల స్రవంతి, రుద్రప్రసాద్ పేర్కొన్నారు.

పరామర్శ

చెన్నారావుపేట : మండలంలోని పాత ముగ్దుం పురం గ్రామానికి చెందిన గాండ్ల సమ్మయ్య ఆదివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందాడు. అలాగే చెన్నారావుపేటకు చెం దిన పర్కాల రాజు శనివారం రాత్రి మృతి చెం దాడు. కాగా ఇరువురి మృతదేహాలపై వైస్ ఎం పీపీ కంది కృష్ణారెడ్డి, జక్క అశోక్, జున్నూతుల రాంరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ కుండె మల్లయ్య, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, కందక ట్ల సాంబయ్య, సుంకరి సాంబయ్య,మల్లయ్య, రమేశ్ నాయకులు పాల్గొన్నారు.

రైస్‌మిల్ యజమానికి..



నర్సంపేట : నర్సంపేటకు చెందిన మిల్లు యజమాని కొటుకూరి సాంబయ్యను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించి ఓదార్చారు. మిల్లులో జరిగిన విద్యుత్ ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో నాగెల్లి వెంకటనారాయణగౌడ్, ఇరుకు కోటేశ్వర్‌రావు, శ్రీరాంతఈశ్వరయ్య, గుంటి కిషన్, కౌన్సిలర్లు దార్ల రమాదేవి, ఎం డి.పాషా తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీకి తరలిన నాయకులు



సంగెం : నర్సంపేట పట్టణంలో నిర్వహించిన ఎంసీపీఐ(యూ) రాష్ట్ర ప్లీనరీకి పార్టీ నాయకు లు, సభ్యులు ఆదివారం సంగెం మండల కమిటీ కార్యదర్శి ఎండి. ఇస్మాయిల్ ఆధ్వర్యం లో తరలివెళ్లారు. గోనేల రాంచందర్, రౌతు శ్రీను, దూడన్న, రామారావు, కుమారస్వామి, సాంబన్న, శ్రీనివాస్‌తో తదితరులు ఉన్నారు.

నియామకం

రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా వైస్ చైర్మన్‌గా మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బెట పెద్దబాబును నియమించారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రాన్ని చూపిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. అనంతరం బాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియ మించినందుకుగాను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



దుగ్గొండి: సురక్షా దివస్‌లో మాట్లాడుతున్న ఏసీపీ సంపత్‌రావు



ఖానాపురం: సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై తిరుపతి



చెన్నారావుపేట: ఎస్సై మహేందర్‌కు పూలబొకే అందిస్తున్న సర్పంచ్ సుజాత

సైబర్ నేరాల నియంత్రణకు కృషి

- ఘనంగా సురక్షా దినోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు

నర్సంపేట : ఆధునిక టెక్నాలజీతో పాటు సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, వీటి నియంత్రణలో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ముందు వరుసలో ఉంటుందని సీఐ పులి రమేష్ అన్నారు. ఈ మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణం లోని అంగడి సెంటర్‌లో ఆదివారం సురక్షా దినోత్స వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాల నుంచి ప్రజలను రక్షించడానికి ప్రత్యేక భరోసా కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతల నిర్వహణలోను పోలీసులు ముందు వరుసలో ఉంటున్నారన్నారు. మత ఘర్ష ణలు లేని సమాజం కోసం పోలీస్‌శాఖ రక్షణగా ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, ఎక్సైజ్ సీఐ, జైల్ సూపరింటెండెంట్, కౌన్సిలర్, తదితరులు పాల్గొన్నారు.

100కు డయల్ చేస్తే.. సత్వర న్యాయం :ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : ఆపదలో ఉన్న వారు డయల్ -100కు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే సాయం అందిస్తారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని రాజపల్లిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సురక్షా దివస్ కార్య క్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను పంపిణీ చేశారు. నర్సంపేట ఆర్డీఓ శ్రీనివాసులు, ఏసీపీ సంపత్‌రావు, సర్పంచ్ నామాల భాగ్యమ్మ, ఎంపీపీ మోతె కళావతి, ఎంపీ డీఓ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నేర నియంత్రణలో పోలీసుల పాత్ర కీలకం

వర్ధన్నపేట : నేర నియంత్రణలో పోలీసుల పాత్ర కీలకమని వర్ధన్నపేట సీఐ సదన్‌కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని ఇల్లంద, శ్రీరామోజీకు మ్మరిగూడెం గ్రామాల్లో పోలీస్ వ్యవస్థలో జరిగిన మార్పులు, తదితర అంశాలతో కూడిన కరపత్రా లను జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ సుంకరి సాంబయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా సీఐ సదన్‌కుమార్, ఎస్సై రామారావులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ మడ్డి రాజ్‌కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్, తూల్ల కుమారస్వామి, కస్తూరి అరుణ్, ఆబర్ల సాయిలు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుదారుడికి మర్యాద

దుగ్గొండి : సమస్యతో వచ్చే ఫిర్యాదు దారుడికి పోలీస్‌స్టేషన్‌లో కుర్చీ వేసి తాగునీరు ఇచ్చి ఫిర్యాదు స్వీకరించే పద్ధతి తెలంగాణలో తప్ప దేశం లో ఎక్కడా లేదని నర్సంపేట ఏసీపీ సంపత్‌రావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సురక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా సభలో ఆయన మాట్లాడారు. కార్యక్ర మంలో సీఐ సూర్యప్రసాద్, తహసీల్దార్ సంపత్‌కు మార్, ఎస్సై నవీన్‌కుమార్, ఎంపీటీసీ మాము నూరి సుమన్, కేశవాపురం, బంధంపల్లి సర్పంచ్ లు నారాయణరెడ్డి, అంకిల్ల సునీత పాల్గొన్నారు.

పోలీస్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

నల్లబెల్లి : తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశానికే ఆద ర్శంగా నిలుస్తోందని నర్సంపేట రూరల్ సీఐ సూర్య ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నల్లబెల్లి, నారక్కపేట, నందిగామ గ్రామాల్లో సురక్షా దినోత్సవాన్ని ఆదివారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు లు చేస్తున్న కృషి, ఫ్రెండ్లీ పోలీస్ విధానం, పోలీసు శాఖ ఆధ్వర్యంలో సమర్థవంతగా నిర్వహిస్తున్న సేవలను వివరించారు. ఎంపీపీ ఊడుగుల సునీత,



నర్సంపేట రూరల్: రాజపల్లి సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఎస్సై నైనాల నగేష్, సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, నాగులగాని సలేంద్ర, సుద్దురి రత్నాకర్ రావు, వక్కల మల్లమ్మ, ఎంపీటీసీలు జన్ను జయ రావు, ఒదేల విజయ, ఎల్లబోయిన సుస్మిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : మండలంలోని పెద్దకొర్పోలు గ్రామం లో ఆదివారం సురక్షా దినోత్సవాన్ని నిర్వహిం చారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్యాం, సర్పంచ్ మహ్మద్ మహబూబ్‌పాష, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె వెంకన్న, ఉప సర్పంచ్ పరుపాటి ఇం ద్రసేనారెడ్డి, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : రాష్ట్రంలో అమలవుతున్న ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో పోలీసులు, ఫిర్యాదుదారుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ మేరకు మండలంలోని అశో క్‌నగర్, ధర్మరావుపేట, బుధరావుపేటతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సురక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కాస ప్రవీణ్‌కుమార్, వెన్ను శృతిపూర్ణచందర్, గొర్రె కవితారవి, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల వల్లే ప్రశాంత జీవనం

సంగెం : పోలీసుల వల్లనే ప్రశాంత జీవనం గడుపు



నర్సంపేట: మాట్లాడుతున్న సీఐ రమేష్

తున్నారని ఎంపీపీ కళావతి అన్నారు. రాష్ట్ర అవతర ణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటుగా గవిచర్ల, మొండ్రాయి గ్రామా ల్లో సురక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, యువకులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ వెంకటేశ్వర్ రావు, ఎంపీఓ కొమురయ్య, ఎస్సై భరత్, సర్పంచ్ లు గుండేటి బాబు, వెంకటయ్య, కుమారస్వామి, కిశోర్‌యాదవ్, ఎంపీటీసీ మల్లయ్య పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం, లింగ గిరి, చెన్నారావుపేట గ్రామంలో సురక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తోట మహేందర్ గ్రామస్తులకు పోలీసులు అందించే సేవలను వివరించారు. అనంతరం సర్పంచ్ వెల్డె సుజాత, కుండె మల్లయ్య, భాస్కర్, సారంగం, ఉప సర్పంచ్ మండల నర్సింహరాము లు, ఎంపీటీసీ గుండాల మహేందర్‌లు పోలీస్ బృ ందంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా ఆదివారం మండలకేంద్రం తోపాటు మండలంలోని గన్నారం తదితర గ్రామా ల్లో ఎస్సై బండారి రాజు నేతృత్వంలో సురక్షా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఆకుల సురేందర్‌రావు, బిల్లా సుధీర్ రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



నల్లబెల్లి : నందిగామలో మాట్లాడుతున్న నర్సంపేట రూరల్ సీఐ సూర్యప్రసాద్



నెక్కొండ: పెద్దకొర్పోలులో..



వర్ధన్నపేట: సీఐ, ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు



వర్ధన్నపేట: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోలీసులు



రాయపర్తి: గన్నారంలో..

నూతన ఎస్సైని కలిసిన రేషన్‌డీలర్లు



నల్లబెల్లి: ఎస్సై నైనాల నగేష్‌ను శాలువాతో సన్మానిస్తున్న రేషన్ డీలర్లు



వర్ధన్నపేట : ఎస్సైని సన్మానిస్తున్న ముస్లింలు

నల్లబెల్లి : నల్లబెల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నైనాల నగేష్‌ను రేషన్ డీలర్ల సంఘం నాయకులు ఆదివారం పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. రేషన్ డీలర్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్న విష యాన్ని ఎస్సైకి వివరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి చెట్టుపల్లి లీలా దామోదర్, మండల అధ్యక్షుడు యార మధుకర్, నాయకులు ఏరుకొండ సదానం దం, పోలుదాసరి భిక్షపతి, పరికి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఎస్సైకి సన్మానం

వర్ధన్నపేట : వర్ధన్నపేట ఎస్సై రామారావు బదిలీ అయిన సందర్భంగా ఆదివారం మండలంలోని కట్ర్యాల గ్రామంలో ముస్లింలు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఎండీ అక్బర్, సయ్యద్ సోఫీ, ఎండీ ఇబ్రహిం, జాంగీర్ బాబు, కాసీం యాకూబ్, గుంశావలీ, బండారి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు



ప్రభుత్వ భూమిలో వెలసిన అక్రమ పిల్లర్లను తొలగిస్తున్న తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది

- తహసీల్దార్ డీఎస్.వెంకన్న
- అక్రమ పిల్లర్ల తొలగింపు

నెక్కొండ : ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ కట్టడాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ డీఎస్.వెంకన్న ఆదివారం హెచ్చరించారు. మండలంలోని చంద్రుగొండ గ్రామ పెద్దచెరువు శిఖం, సమీపంలోని ప్రభుత్వ భూముల అక్రమాలపై అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి, తగు చర్యలు చేపట్టారు. చెరువు సమీపంలోని ప్రభుత్వ భూమిలో సర్వే నంబర్ 707అక్రమంగా వెలసిన పిల్లర్లను తహసీల్దార్ దగ్గ రుండి తొలగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్వతగిరి మండలంలోని ఏను గల్లు శివారు తూర్పుతండాకు చెందిన బానోత్ మోహన్ అక్రమంగా భవన నిర్మాణానికి రాతి బం డపై పిల్లర్లను నిర్మించారని అన్నారు. అలాగే చం ద్రుగొండ గ్రామ రెవెన్యూ శివారు సర్వే నంబరు 675, 675/2, 707లో ఎంత భూమి ఉంది.. ఎంత భూమి అక్రమణకు గురైంది.. ఎవరెవరికి భూమి పట్టాలు ఉన్నాయి.. అనే కోణంలో విచారణ చేస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరుగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎవరైనా అక్రమం నిర్మాణాలు, కబ్జాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

ఏరువాక పౌర్ణమి వేడుకలు

దుగ్గొండి : వర్ష రుతువులో మొదటిగా వచ్చే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమిని అన్నదాతలు ఏరువాక పున్నమిగా జరుపుకుంటారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాలలో రైతులు తొలికరి జల్లుల ఆగమనాన్ని కోరుతూ ఏరువాక పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. నేలతల్లికి పసుపు, కుం కుమ, పాయసం సమర్పించి టెంకాయలు కొట్టారు. పంటలు సమృద్ధిగా పండాలని వేడుకు న్నారు. దుక్కిటెద్దులను అందంగా అలంకరించి దున్నడానికి సిద్ధంగా చేసిన నాగలితో పొలాలకు వెళ్లి దుక్కి దున్నే పనులు ప్రారంభించారు.

పర్వతగిరి : తొలకరి జల్లుల ఆగమనంతో రైతులు ఆనందోత్సాహాల మధ్య అరక దున్నడంతో పొలం పనులు మొదలవుతాయి. దీంతో సంప్రదాయికం గా రైతులు ఏరువాక పున్నమిని పండుగలా జరుపు కుంటారు. ఆరోజు ఎడ్లను కడిగి చక్కగా అలంక రిస్తారు. వాటికి పొంగలి పెడతారు. అనంతరం రైతులందరూ సామూహికంగా ఎడ్లను తోలుకుని పొలాలకు వెళ్లి దుక్కి దున్నుతారు. ఎడ్లను అలంక రిస్తారు. అంతే కాకుండా ఎద్దులకు బండలు(బరు వైన రాళ్లు) కట్టి పరుగులు తీయిస్తారు.



దుగ్గొండి: అరక దున్నుతున్న రైతు

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చెన్నారావుపేట: ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



నర్సంపేట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి జెడ్పీ ఎస్ఎస్‌లో 2001-02లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన గురువులతో కలిసి ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో చదివిన గత రోజులను స్మరించుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, రుషి, సంప త్‌రావు, రాజగోపాల్, అలీ, యుసుమొద్దీన్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగెం రాజు, రజని, చల్ల రాజు, మొయినొద్దీన్, రాజేందర్, రాజు, రమేష్, రవి, రాంచందర్, బాబు, శంకర్‌రావు, రాజేందర్, సుహాసిని, సుమ లత, అనిత, రమ, సహనాజ్, రమాదేవి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

2003-04బ్యాచ్ విద్యార్థులు

నర్సంపేట : నర్సంపేటలోని జిల్లా పరిషత్ సెకం డరీ మోడల్ స్కూల్‌లో 2003-04 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భం గా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనం దంగా గడిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు పూర్ణచందర్, మాధవి, సారయ్య, అజయ్, విద్యార్థులు ఆబోతు రాజు, కోల చర ణ్‌రాజ్, సురేందర్, అనిల్, సునీల్, రంజిత్, భాస్క ర్, నరేష్, సంతోష్, కళ్యాణి, సంధ్య, అర్పిత, స్వాతి, సాగరిక, సలత్, నిర్మల పాల్గొన్నారు.



రాయపర్తిలో..

2004-05బ్యాచ్..

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లి ప్రభుత్వ పాఠ శాలలో 2004-05లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. పూర్వ ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కత్తి సోమన్న, అశోక్, శ్రీను, శ్రీను, అక్బర్, యాకన్న, మధు, చాంద్‌పాషా, రమేష్, స్వాతి, కవిత, పద్మ, మమత, లావణ్య, పర్వీన, ఖాజాబీ, అనిత, సృజన తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: గురువులతో పూర్వ విద్యార్థులు

2006-07బ్యాచ్..

నల్లబెల్లి : మండల కేంద్రంలోని ఉదయశ్రీ హైస్కూ ల్‌లో 2006-07 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒక రినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని యోగక్షే మాలు తెలుసుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసు కొని ఆనందంగా గడిపారు. అనంతరం వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక లను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అజయ్, సాంబమూర్తి, రంజిత్, నిరోషా, మమత, సరయు, మానస, గంగరాజు, రాజు, మునిశ్వర్, విజయ్, భరత్ పాల్గొన్నారు.

ఉత్సవాలపై ఉన్న సోయి అభివృద్ధిపై లేదు

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహి స్తున్న దశాబ్ది ఉత్సవాలపై ఉన్న సోయి దళితుల సమగ్ర అభివృద్ధిపై లేదని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెం టర్‌లో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత కుటుంబాల అభివృద్ధి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పం డించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రాష్ట్రం లో దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం బాధాక రమన్నారు. రెండు సంవత్సరాలుగా దళితబంధు పథకం అమలు ఒక్క అడుగు కూడా ముందుకు పోవడం లేదన్నారు. మొదటి దశలో ప్రతి నియో జకవర్గంలో వంద మందికి ఇచ్చిన పథకం అమ లును అవినీతి సాకుతో నిలిపివేయడం తగద న్నారు. లబ్ధిదారుల ఎంపికను ఎమ్మెల్యేల నుంచి తప్పించి ఆన్‌లైన్ విధానం, జిల్లా కలెక్టర్లు ఎంపిక చేయాలన్నారు. ఈ విధానం వల్ల ప్రజా ప్రతినిధు లు, దళితుల జోక్యం తగ్గుతుందన్నారు. ఇప్పటికే లబ్ధిపొందిన వారిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. పాలక వర్గాల నాయకులు లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు వాహనాలు, వరికోత మిషన్లు, ట్రాక్టర్లు ఇప్పటికి కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. దళితబంధుకు 2023-24ఆర్థిక సంవత్స రంలో కేటాయించిన రూ.17,700కోట్లను వచ్చే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందే ఖర్చు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాల అమ లులో ఆయా ప్రభుత్వాల నిర్లక్ష్యం, వివక్షతలను విడనాడాలని కోరారు. దళితబంధు అమలు కోసం ఉమ్మడి వరం గల్ జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడ తామని హెచ్చరిం చారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (బొజ్జతారకం) రాష్ట్ర కార్యదర్శి జన్ను సాం బయ్య, మైసి దేవేంద ర్, మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు ఈశ్వ ర్, రవి, మల్లయ్య, విజయ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చుంచు రాజేందర్